GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 18-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ఎలీనినోపై ముందస్తు చర్యలు తీసుకుంటే విమర్శలా?

- ప్రకృతి విపత్తుపై రాజకీయ విమర్శలు తగవు
- బీఆర్ఎస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి : అశోక్
- కరోనా సమయంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు మరిచిపోయారా?
- ప్రకృతి వైపరీత్యాలకు రాజకీయ రంగు పులమడం తగదు: దొడ్ల అశోక్

8

అనంతారం పంచాయతీలో నిధుల గోల్‌మాల్ అనుమానాలు!

గామ నిధుల లెక్కలు అడిగితే ముఖం చాటేసిన పాలకులు!

4

- అక్టోబర్ 28న గ్రామసభలో నిలదీత.. నవంబర్ 6న ఆధారాలతో వస్తామన్న హామీ బేఖాతర్!
- శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, పైప్‌లైన్ బిల్లులపై అనుమానాలు.. కార్యదర్శి ఫోన్‌కూ స్పందన కరువు!
- గ్రామ నిధుల ఖర్చుపై ప్రశ్నిస్తే సమాధానం ఏదీ?
- గ్రామసభకు హామీ ఇచ్చి ముఖం చాటేసిన కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్!
- అభివృద్ధి పనుల బిల్లులపై గ్రామస్తుల అనుమానాలు.. ఆధారాలతో వస్తామన్న పాలకులు ఏమయ్యారు?



కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ బీమా లక్ష్యం

- ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కోరారు. ఈ పథకం అమలుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం, నమోదు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన ఏర్పాట్లపై మంగళవారం

మిగతా 2లో

మా శేరిలింగంపల్లి భూములు మా హక్కు....

మా ప్రజలకే చెందాలి...



క్రైమ్ మిర్రర్
మియాపూర్:

మియాపూర్‌లోని సర్వే నెం. 100, 101లోని సుమారు 550 ఎకరాల భూముల వేలం నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, క్రీడా మైదానాలు, పార్కులు, గ్రీన్ బెల్టుల కోసం ఈ భూములను కేటాయించాలని కోరారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నేడు 18-11-2026, బుధవారం ఉదయం 8:30 గంటలకు మియాపూర్‌లోని ఈ భూములను సందర్శించనున్నారు. ప్రకృతి ప్రేమికులు, పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజలు, యువత, ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపాలని రవికుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ బీమా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. కుటుంబంలో జీవనోపాధికి ప్రధాన ఆధారంగా ఉన్న వ్యక్తికి బీమా వర్తించేలా నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఆదాయం ఆర్జిస్తున్నట్లయితే, బీమా వర్తించే వ్యక్తిని ఆ కుటుంబ సభ్యులే ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. కులం, మతం, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కుటుంబ పెద్ద లేదా జీవనోపాధికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా బీమా సొమ్ము ద్వారా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తుల నమోదు కోసం జిల్లావ్యాప్తంగా శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు, తెలిపారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన, అంటే 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన అర్హులైన వ్యక్తులు ఈ పథకం పరిధిలోకి వస్తారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను కూడా ప్రభుత్వ సర్వే, అందుబాటులో ఉన్న కుటుంబ డేటా ఆధారంగా పరిశీలించి, మార్గదర్శకాల ప్రకారం నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బీమా ప్రయోజనం పొందే వ్యక్తి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసిన సందర్భంలో బీమా మొత్తాన్ని ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే వివరాలను కూడా దరఖాస్తులో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. దరఖాస్తు సమయంలో నామినీలు హాజరు కావాలని, నామినీ మైనర్ అయినట్లయితే వారి తరఫున అపాయింటీ హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుల నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణలో అధికారులకు సూచించారు. నమోదు చేసిన వివరాలను కుటుంబ సభ్యులకు పూర్తిగా చదివి వినిపించి, వారు అర్థం చేసుకున్న తర్వాతే సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. తాము ఏ పథకం కింద దరఖాస్తు చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా వివరించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణపై ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఇందుకోసం గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, కంప్యూటర్లు, ఇంటర్నెట్, ఇతర సాంకేతిక వసతులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డులను వెంట తీసుకురావాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను కూడా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి నమోదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబం వినియోగించుకునేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, సిపిఓ సుజాత, డిఆర్డిఓ చిన్న ఓబులేసు, ఈడిఎం నరేశ్ , మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మక్త మహబూబ్‌పేట్ పెద్ద కుడి చెరువు సుందరీకరణ పనుల పరిశీలన...

క్రైమ్ మిర్రర్ మియాపూర్ : మక్త మహబూబ్‌పేట్‌లోని పెద్ద కుడి చెరువు సుందరీకరణ, పునరుద్ధరణ పనులను మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇరిగేషన్ అధికారులు, మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువులు మనకు ఎంతో విలువైన సహజ వనరులని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అధికారులతో చర్చించారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో పెద్ద కుడి చెరువును సుందరమైన, ఆహ్లాదకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చెరువు సమీపంలో డ్రైనేజీ మళ్లింపు, మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీ.ఈ. ఉదయ్ భాస్కర్, ఏ. ఈ. లింగ స్వామి, మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యుడు చైతన్య, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నిమోనియాపై అప్రమత్తతతో చిన్నారుల ప్రాణాలకు రక్షణ

- ం ఈ నెల 12 నుంచి జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు
- ం 15 నుంచి 21 వరకు నవజాత శిశు సంరక్షణ వారోత్సవాలు
- ం పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

మంచిర్యాల నవంబర్ 17(క్రైమ్ మిర్రర్) : నిమోనియా లక్షణాలను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యం అందించడం ద్వారా చిన్నారుల ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం మంచిర్యాలలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అనిల్ కుమార్‌తో కలిసి వైద్య ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో నిమోనియా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, పోషకాహార లోపం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి నిమోనియా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. పిల్లల్లో దగ్గు, జ్వరం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస సమయంలో ఛాతి లోపలికి వెళ్లడం, పాలు తాగలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, సకాలంలో టీకాలు వేయించడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా నిమోనియా ముప్పును తగ్గించవచ్చన్నారు. లక్షణాలు కనిపిస్తే ఇంటి వద్దే వైద్యం చేస్తూ సమయం వృథా చేయవద్దని సూచించారు.అదేవిధంగా ఈ నెల 15 నుంచి 21 వరకు నవజాత శిశు సంరక్షణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, బిడ్డకు తగినంత వెచ్చదనం కల్పించాలని సూచించారు. సకాలంలో టీకాలు వేయించడంతోపాటు శిశువులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. శిశువుల్లో ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, తల్లులకు శిశు సంరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా నవజాత శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్, రషీద్, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, శ్రీనివాస్, సుమన్, సురేందర్, ఆర్ఎన్ పద్మ, శంకర్, రవి తదితర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, సంబంధిత ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో భాగంగా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సహాయం తమకు వైద్య ఖర్చుల విషయంలో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కుటుంబాల్లో త్వరలో నిర్వహించనున్న వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో పేదలకు వేలాది కొత్త పింఛన్లు

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా కృషి: ఎమ్మెల్యే కసిరెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయడంపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒక్క కల్వకుర్తి నియోజకవర్గంలోనే వేలాది కొత్త పింఛన్లు మంజూరు కావడం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చే విషయమని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ నగదును జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హత ఉండి పింఛన్ పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని, వారికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్ఎఫ్ఎల్-1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్ఎఫ్ఎల్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బావండ్ల మధు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మున్సిపల్ మాజీ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి శ్రీనివాసులు, గంధం కిరణ్ ప్రసాద్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్, గండికోట రాజు, పాండు గౌడ్, మేకల శ్రీనివాసులు, గంప శ్రీనివాసులు, పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు వట్టేపు కిషోర్, నరేష్, దుబ్బ నాగేష్, అనిల్‌తో పాటు ఆర్ఎస్పీ ఫౌండేషన్ సభ్యులు అశ్విన్, కిరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.



దోబీ పోస్టులు భర్తీ చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేసిన- రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

నియామకాలు కాలయాపన చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం -జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్

క్రైమ్ మిర్రర్, కోడంగల్ : కోడంగల్ పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ సమక్షంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవంతో జీవించే అవకాశాలను కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ.....పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 320 పడకల ప్రభుత్వ హాస్పిటల్, గురుకుల హాస్టల్, ఇంజనీరింగ్ హాస్టల్, బీటెక్ హాస్టల్, నర్సింగ్ హాస్టల్ మరియు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బట్టలు ఉతికే ధోబీ పోస్టులను రజక వృత్తిదారులతో తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి తరపున గత రెండు నెలలుగా సంబంధిత అధికారులను కలిసి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ మాట్లాడుతూ..... దోబీ పోస్టుల విషయమై హాస్పిటల్ సూపరింటెండెంట్, హాస్టల్ వార్డెన్లు, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్, జిల్లా కలెక్టర్, కోడంగల్ మున్సిపల్ చైర్మన్ ను కలిసి మా సమస్యను వివరించి, రజక వృత్తిదారులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ మాట్లాడుతూ...దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోందని ఆయన అన్నారు.

మా ప్రధాన డిమాండ్లు:

.కోడంగల్ 320 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌లో ధోబీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. గురుకుల, ఇంజనీరింగ్, బీటెక్, నర్సింగ్ హాస్టళ్లలో ధోబీ పోస్టులను రజక వృత్తిదారులతో భర్తీ చేయాలి.



.నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధోబీ పోస్టును ఏర్పాటు చేసి, రజకులకు ఉపాధి కల్పించాలి. రజకుల సంప్రదాయ వృత్తికి తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తూ, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలి. గతంలో సమర్పించిన వినతిపత్రాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలి.

వినతి అందజేసిన వారిలో

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు,మూడనమ్మకాల నిర్మూలన సంఘం నాయకులు ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీద వెంకటయ్య దౌల్తాబాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లలిత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ అశోక్, పరిగి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాకలి కృష్ణ,దౌల్తాబాద్ శ్యామప్ప, దౌల్తాబాద్ కృష్ణ ఇస్త్రీ, చాకలి గోపి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు **ఇంచార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి**

వనపర్తి, నవంబర్ 17 (క్రైమ్ మిర్రర్): క్యాన్సర్‌పై భయపడకుండా అవగాహన పెంచుకోవాలి.. ప్రారంభ దశలో గుర్తిస్తే సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక, బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు, గుట్కా, పాన్, సిగరెట్, మద్యం వంటి చెడు అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకాలుగా మారుతున్నాయని తెలిపారు. ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ అంటే మరణం కాదని, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్సతో కోలుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపైనా శ్రద్ధ వహించాలని కోరారు.

చెడు అలవాట్లతో అనారోగ్య సమస్యలు

స్టూడెంట్ కౌన్సిలర్ కృష్ణయ్య మాట్లాడుతూ క్యాన్సర్ పేరు వినగానే భయపడకుండా వ్యాధిపై సరైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. అధిక నూనె, కారం కలిగిన ఆహారం, ఫాస్ట్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్



కవర్లలో వేడి ఆహార పదార్థాలను తినకూడదని, వాడిన నూనెను పదేపదే ఉపయోగించరాదని తెలిపారు. పొగాకు, గుట్కా, సిగరెట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.

పోషకాహారం.. వ్యాయామంతో ఆరోగ్య పరిరక్షణ

ఆకుకూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులకు వివరించారు.అనంతరం ‘కిల్ క్యాన్సర్’ అవగాహన పోస్టర్‌ను కళాశాల సిబ్బంది విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, జాకీర్, వెంకటలక్ష్మి, శిల్ప, ఈశ్వర్, బోధనేతర సిబ్బంది విమలాదేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


అనంతారం పంచాయతీలో నిధుల గోల్‌మాల్ అనుమానాలు!


- గ్రామ నిధుల లెక్కలు అడిగితే ముఖం చాటేసిన పాలకులు!
- అక్టోబర్ 28న గ్రామసభలో నిలదీత.. నవంబర్ 6న ఆధారాలతో వస్తామన్న హామీ బేఖాతర్!
- శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, పైప్‌లైన్ బిల్లులపై అనుమానాలు.. కార్యదర్శి ఫోన్‌కూ స్పందన కరువు!
- గ్రామ నిధుల ఖర్చుపై ప్రశ్నిస్తే సమాధానం ఏదీ?
- గ్రామసభకు హామీ ఇచ్చి ముఖం చాటేసిన కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్!
- అభివృద్ధి పనుల బిల్లులపై గ్రామస్తుల అనుమానాలు.. ఆధారాలతో వస్తామన్న పాలకులు ఏమయ్యారు?

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- గ్రామ అభివృద్ధి పనుల పేరుతో నిధులు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో చూపిస్తున్నారా? క్షేత్రస్థాయిలో పనులు జరగకుండానే బిల్లులు చెల్లించారా? పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, పైప్‌లైన్ పనుల పేరుతో అధిక మొత్తాల్లో బిల్లులు రూపొందించారా? అంటూ గుండాల మండలం అనంతారం గ్రామ ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.గ్రామంలో అభివృద్ధి పనులు జరగకపోయినా జరిగినట్లు చూపిస్తూ నిధులు ఖర్చు చేసినట్లు బిల్లులు రూపొందించారనే అనుమానాలు వ్యక్తం చేస్తూ అక్టోబర్ 28న గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ ప్రజలు, యువకులు హాజరై గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, చేపట్టిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన ఖర్చుల వివరాలను కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ప్రశ్నించారు. ముఖ్యంగా శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, పైప్‌లైన్ పనుల పేరుతో చూపించిన బిల్లులపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. పనులు ఎక్కడ చేశారు? ఎంత ఖర్చు చేశారు? ఎవరికి బిల్లులు చెల్లించారు? అనే ప్రశ్నలతో పాటు బిల్లులకు సంబంధించిన పూర్తి ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొన్ని చెల్లింపులు సర్పంచ్, ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులు, వారి సన్నిహితులకు సంబంధించిన వెండర్ల ఖాతాల్లోకి వెళ్లాయనే ఆరోపణలు కూడా గ్రామస్తుల నుంచి వినిపించాయి. ఈ ఆరోపణలపై అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

"ఆధారాలతో వస్తామన్నారు.. ఆచరణలో ఏమైంది"?

అక్టోబర్ 28న జరిగిన గ్రామసభలో గ్రామస్తులు నిలదీయడంతో కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్ ముగ్గురూ నవంబర్ 6న మరోసారి గ్రామసభ నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆ సమావేశానికి అన్ని బిల్లులు, చెల్లింపుల వివరాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన ఆధారాలు తీసుకొచ్చి ప్రజల సమక్షంలో





చూపిస్తామని, గ్రామస్తుల సందేహాలకు సమాధానాలు చెబుతామని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 6వ తేదీ వచ్చినా హామీ ఇచ్చిన గ్రామసభ నిర్వహించకపోవడం, గ్రామస్తులకు వివరణ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అంతేకాకుండా కార్యదర్శికి ఫోన్ చేసినా స్పందించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

"గ్రామ నిధుల లెక్కలు అడిగితే మౌనమేనా"?

ప్రజాధనంతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి పారదర్శకమైన లెక్కలు ఉండాలి. గ్రామ ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులపై ఉంది. హామీ ఇచ్చిన తేదీన గ్రామసభ నిర్వహించకపోవడం, బిల్లుల ఆధారాలు చూపించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. జిల్లా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి అనంతారం గ్రామ పంచాయతీలో గత రెండేళ్లుగా ఖర్చు చేసిన నిధులపై సమగ్ర విచారణ చేపట్టాలని, శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, పైప్‌లైన్ పనుల బిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెల్లింపులు జరిగిన వెండర్ల వివరాలు, బ్యాంకు లావాదేవీలు, పనుల కొలతలు, తీర్మానాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధి హామీ పనులతో గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత

షేడ్‌నెట్ సాగుతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాలకు శాశ్వతంగా ఉపయోగపడే ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కల్వకుర్తి మండలం పంజాగుల గ్రామంలో వివి జి రామ్ జి పథకం కింద చేపడుతున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, ఉపాధి కల్పనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయానికి ఉపయోగపడే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలో దాసరి లక్ష్మమ్మ మహిళా సంఘం ఆధ్వర్యంలో 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన షేడ్‌నెట్ హౌస్‌ను కలెక్టర్ సందర్శించారు. రూ. 1.46 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌కు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ కింద రూ. 73 వేల ఆర్థిక సహాయం అందించింది. ఇందులో సాగు చేస్తున్న ఆకుకూరలు, కీరదోస, క్యాప్సికం, తీగ టమాట తదితర పంటలను పరిశీలించి మహిళా సంఘం సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. షేడ్‌నెట్ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించి, మార్కెట్లో మంచి ఆదాయం పొందే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన పెంచుకొని వ్యవసాయ ఆధారిత ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. విజయవంతమైన ప్రత్యామ్నాయ సాగు విధానాలను ఇతర రైతులు కూడా అనుసరించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, కల్వకుర్తి డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జగన్, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో యాదయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రత తప్పనిసరి

పంజాగుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం కల్వకుర్తి మండలం పంజాగుల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల విధుల నిర్వహణ, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు 43 మంది విద్యార్థులు ఉండగా, నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పెంచేందుకు తల్లిదండ్రులతో సంప్రదింపులు జరపాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా అవగాహన కల్పించాలని సూచించారు..అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. వంటశాలలో పరిశుభ్రత పాటించాలని, భోజనం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల మెరుగుదలకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో యాదయ్య, మండల విద్యాధికారి శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ పర్వతాలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బీఆర్ఎస్‌లోకి గిరిజన సేవ సంఘం నేత హన్మ నాయక్

క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు (కడ్తాల): కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్‌ను గిరిజన సేవ సంఘం



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీ. హన్మ నాయక్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హన్మ నాయక్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కల్వకుర్తి నియోజకవర్గంలో వేలాది మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.దీనిపై జైపాల్ యాదవ్ స్పందిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సంప్రదించి వారిని త్వరలోనే పార్టీలోకి ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. వీరి చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బంజారా సేవాదళ్ నేతలు నేనావత్ వేణు నాయక్, సురేష్ నాయక్ ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో వీ. హన్మ నాయక్ భేటీ

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో గిరిజన సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీ. హన్మ నాయక్ బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హన్మ నాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత లభించిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తిస్తూ బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సంప్రదింపులు జరిపి పార్టీలోకి ఆహ్వానించి చేరిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నామని, వారి చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బంజారా సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ వేణు నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రెయిన్‌బో పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందించిన ప్రముఖులు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: 28వ నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉర్కొండ రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పోటీల్లో పాల్గొన్న 19 మంది విద్యార్థులను నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, ఉర్కొండ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ జె. లక్ష్మీనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ సాధనతో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నస్రీన్, ఉపాధ్యాయ బృందం, మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





30 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం -- సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని అల్లందేవిచెరువు, నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామాలకు చెందిన నూతనంగా చేయూత పింఛన్లకు అర్హత పొందిన 30 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ చేతుల మీదుగా పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చేయూత పింఛన్లను నెలకు రూ. 4,000కు పెంచి అందించాలని, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు



ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రకటించిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన సంక్షేమ హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్,వార్డు సభ్యులు గుండు లింగస్వామి గౌడ్, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

వనపర్తి నవంబర్ 17 క్రైమ్ మిర్రర్ : తెలుగు సాహిత్య చరిత్రలో తనదైన రచనా శైలితో చిరస్థాయిగా నిలిచిన మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు సముచిత గౌరవం కల్పించాలని, వనపర్తి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అలాగే తరతరాలుగా సంప్రదాయ కుమ్మరి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (ఫ=ఖూ) వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకులు వనపర్తి జిల్లా అధ్యక్షులు సుగురు రాములు. గౌరవ అధ్యక్షులు సూర్యవంశం వెంకటేష్ స్వామి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు రాములు, గౌరవ అధ్యక్షుడు సూర్యవంశం వెంకటస్వామి మాట్లాడుతూ.. ఆతుకూరి మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సరళమైన తెలుగు భాషలో రామాయణాన్ని రచించి సామాన్య ప్రజలకు సైతం సాహిత్య మాధుర్యాన్ని చేరువ చేసిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని కొనియాడారు. ఆమె చరిత్ర, సాహిత్య ప్రతిభ భావితరాలకు తెలిసేలా ప్రతి మండల కేంద్రంలో విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. తరతరాలుగా మట్టి కుండలు, ప్రమిదలు ఇతర మట్టి వస్తువులను తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న కుమ్మర కుటుంబాలు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని నాయకులు తెలిపారు. సంప్రదాయ వృత్తిని కాపాడటంతో పాటు ఆధునిక పద్ధతుల్లో ఉపాధిని మెరుగుపరుచుకునేందుకు విద్యుత్‌తో పనిచేసే కుండల తయారీ చక్రాలు, ఆధునిక పనిముట్లు అందించాలని కోరారు. మట్టి నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కుమ్మర కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కుమ్మర యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన శిక్షణ అందించాలని విజ్ఞప్తి చేశారు. కుమ్మర సంఘాల అభివృద్ధికి, సామాజిక భవనాల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. తుకూరి మొల్లమాంబ కుమ్మర సామాజిక వర్గానికి గర్వకారణమని, ఆమెకు తగిన గుర్తింపు కల్పించడం ద్వారా సమాజంలో సాంస్కృతిక చైతన్యం, భావితరాల్లో స్ఫూర్తి పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

పేరు బోర్డు కూడా లేని అనంతారం గ్రామపంచాయతీ కార్యాలయం!

సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి ఉన్నా పట్టించుకునే వారేరీ? ప్రజాపాలనకు నిలయమైన కార్యాలయానికే గుర్తింపు కరువు.. ఇదేనా గ్రామ అభివృద్ధి?

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-అనంతారం గ్రామానికి పాలన అందించాల్సిన గ్రామపంచాయతీ కార్యాలయమే నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గుండాల మండలం అనంతారం గ్రామపంచాయతీ భవనానికి కనీసం గ్రామపంచాయతీ కార్యాలయం అనే పేరు బోర్డు కూడా లేకపోవడం స్థానిక పరిస్థితులకు అద్దం పడుతోంది.గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఉన్నప్పటికీ కార్యాలయానికి కనీస గుర్తింపు లేకుండా ఉండటం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన కార్యాలయానికే ఈ దుస్థితి ఉంటే గ్రామ అభివృద్ధి ఎలా సాగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ భవనం ఉందా? లేక సాధారణ భవనమా? అని గుర్తించలేని పరిస్థితి నెలకొనడం పాలకుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామపంచాయతీ భవనానికి నేమ్ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు కార్యాలయాన్ని అవసరమైన సౌకర్యాలతో తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందాలి

ఆరుతడి పంటలు, పందిరి కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: నాగర్ కర్నూల్ జిల్లా రైతులు సంప్రదాయ పంటల సాగు విధానాలకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వినియోగంతో అధిక ఆదాయం అందించే ఆరుతడి పంటలు, పందిరి కూరగాయల సాగును ప్రోత్సహించుకోవాలని, పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకొని మెరుగైన ఆదాయం పొందవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతాంగానికి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని ముకురాల, పంజాగుల గ్రామాల్లో కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు చేపట్టిన ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలను పరిశీలించారు. పంటల సాగు విధానం, పెట్టుబడి వ్యయం, దిగుబడులు, మార్కెటింగ్ అవకాశాలు, రైతులకు లభిస్తున్న ఆదాయం తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముందుగా కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలో రైతు రాజేందర్ రెడ్డి తన ఆరు ఎకరాల వ్యవసాయ భూమిలో చేపట్టిన పందిరి కూరగాయలు, చిక్కుడు సాగును కలెక్టర్ పరిశీలించారు. పందిరి సాగు విధానంలో మొక్కల పెంపకం, పంటల నిర్వహణ, నీటి వినియోగం, దిగుబడి వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. సంప్రదాయ పంటలతో పోలిస్తే ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా ఎంత మేరకు ఆదాయం లభిస్తుందనే అంశాలను చర్చించారు. అదే విధంగా గ్రామంలో సాగు చేస్తున్న బొప్పాయి పంటను కూడా పరిశీలించి, మొక్కల పెరుగుదల, పంట దిగుబడి, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ..... ప్రస్తుత సీజన్ పరిస్థితిలో వరి సాగును పూర్తిస్థాయిలో తగ్గించి, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వరి సాగుకు అధికంగా నీరు అవసరమవుతుందని, అదే సమయంలో కూరగాయలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు వంటి ఆరుతడి పంటలను ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే నీటి పొదుపుతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. రైతులు ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను గుర్తించి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పంట వేసే ముందే మార్కెట్ అవసరాలు, ధరలు, పెట్టుబడి వ్యయం, దిగుబడి అవకాశాలను అంచనా వేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని రైతులకు అవగాహన కల్పించారు. ముకురాల గ్రామంలో ఎద్దు గానుగ ద్వారా తయారు చేస్తున్న నూనె ఉత్పత్తులను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంప్రదాయ పద్ధతిలో నూనె తయారీ విధానం, ఉపయోగిస్తున్న ముడి సరుకులు, ఉత్పత్తుల నాణ్యత, తయారీ వ్యయం, విక్రయ విధానం తదితర వివరాలను నిర్వాహకులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. సంప్రదాయ గానుగ నూనెలకు వినియోగదారుల్లో ఉన్న ఆదరణ, ఉత్పత్తులకు మార్కెట్‌లో లభిస్తున్న ధరలు, మార్కెటింగ్ అవకాశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను కేవలం ముడి సరుకులుగా విక్రయించకుండా, వాటికి విలువ జోడించి నాణ్యమైన ఉత్పత్తులుగా తయారు చేసి మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. స్థానికంగా లభించే వనరులను వినియోగించుకొని చిన్న తరహా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లను ప్రోత్సహించుకోవాలని తెలిపారు.

నూతన చేయూత పెన్షన్ల మంజూరి పత్రాల పంపిణీ చేసిన

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామెరలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన చేయూత పెన్షన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం లోని ,యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ, నారాయణపూర్ మండలాలలో చేయూత పింఛన్ కి ఎంపికైన 2418 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు...చౌటుప్పల్ మున్సిపాలిటీలో 531 మంది లబ్ధిదారులు, చౌటుప్పల్ మండలంలో 970 మంది లబ్ధిదారులు, నారాయణపూర్ మండలంలో 917 మంది లబ్ధిదారులు చేయూత పెన్షన్ మంజూరి పత్రాలను అందుకున్నారు.. పెన్షన్ అందుకున్న వారిలో ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఉన్నారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వేయికళ్లతో ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న శుభదినం ఈరోజు వచ్చింది. 10 సంవత్సరాల క్రితం ఎప్పుడో ఇచ్చారు ఆ తర్వాత కొత్త పింఛన్లు రాలేదు వేల మంది తల్లులు ఎదురుచూసిన క్షణం ఇది కేవలం మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కొన్ని పింఛన్లు వచ్చాయి ఒంటరి మహిళలు వితంతువులు వికలాంగులు చేనేత గీత కార్మికులకు పింఛన్ ఇవ్వడం చాలా మంచి నిర్ణయం వీరితోపాటు వృద్ధులకు కూడా ఇస్తే బాగుండేది వృద్ధాప్య పింఛన్లు కూడా ప్రభుత్వం త్వరలోనే ఇవ్వాలని కోరుతున్నా ఈ ప్రభుత్వం ఈ విషయంలో కట్టుబడి ఉంది వృద్ధాప్య పింఛన్ల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా రాబోయే కాలంలో వృద్ధాప్య పింఛన్లు ఇస్తాం పింఛను పెంచే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి,, మీ తరపున నేను కొట్లాడుతా ప్రభుత్వ ఉన్నది పెట్టుబడిదారుల కోసం కాదు కాంట్రాక్టుల కోసం కాదు. ఈ ప్రభుత్వం పని చేయాల్సింది పేదల కోసం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద వాళ్లకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది త్యాగాల పునాదుల మీద అనుకున్న స్థాయిలో పేదవాళ్లకు న్యాయం జరగలేదన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు సెక్రటరీలు, చౌటుప్పల్ మున్సిపాలిటీ చోటుప్పల్ నారాయణపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు....



అల్లందేవిచెరువులో 30 మందికి నూతన పింఛన్లు మంజూరు

చేయూత పథకం కింద లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేత

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, అల్లందేవిచెరువు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం కింద 30 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులకు మంజూరైన పింఛన్ పత్రాలను మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు పింఛన్లు మంజూరు కావడం వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పించనుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క శేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సుర్వి చంద్రం, వార్డు సభ్యుడు గుండు లింగస్వామి, మాజీ వార్డు సభ్యుడు గుండు రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు సుర్వి జంగయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుర్వి నరసింహ గౌడ్, జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, నాయకులు, పింఛన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేసిన

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో చేయూత పెన్షన్ లబ్ధిదారులకు పత్రాలను గుడిమల్కాపురం శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ జగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, అనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఎల్లప్పుడూ కష్టపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు సురపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, చేనేత సహకార సంఘం చైర్మన్ చిలుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారగొని శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, వడ్డేపల్లి శివప్రసాద్, వలిగొండ మహేష్, కారోబర్ పున్నం యాదగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన గీత కార్మికులకు పెన్షన్లలో అన్యాయం!

మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు,బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బద్దం యాదయ్య గౌడ్ ఆగ్రహం



క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:- నేడు ప్రభుత్వం మంజూరు చేసిన గీత కార్మిక పెన్షన్ల జాబితాలో తీవ్ర అవకతవకలు జరిగాయని, అసలైన అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు బద్దం యాదయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లు గీత వృత్తినే నమ్ముకుని, ఏళ్ల తరబడి తాటి చెట్లు ఎక్కి జీవనం సాగించిన నిజమైన గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు కాకపోవడం విచారకరమన్నారు. కనీసం తాటి చెట్టు ఎక్కడం కూడా తెలియని కొందరు అనర్హులకు నేటి జాబితాలో పెన్షన్లు ఎలా మంజూరు చేశారని ఆయన అధికారులను ప్రశ్నిస్తున్నారు.గతంలో మా లాంటి వారు కూడా ఎన్నో ఏళ్లు తాళ్లు ఎక్కి, ఈ వృత్తిపైనే ఆధారపడి బతికిన వాళ్లమే. వయసు మీద పడి కష్టపడలేని స్థితిలో ఉన్న మా లాంటి వారికి ఎందుకు పెన్షన్ రాలేదని ఆయన నిలదీశారు. క్షేత్రస్థాయిలో సరైన విచారణ జరపకుండా, రాజకీయ ఒత్తిళ్లతోనో లేదా అధికారుల నిర్లక్ష్యంతోనో అనర్హులకు పెన్షన్లు కట్టబెట్టారని ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నేడు విడుదల చేసిన గీత కార్మిక పెన్షన్ల జాబితాపై సమగ్ర విచారణ జరిపించాలని బద్దం యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. అనర్హుల పేర్లను తొలగించి, కల్లు గీత వృత్తిపై ఆధారపడిన ప్రతి ఒక్క అర్హుడికి న్యాయం చేసి పెన్షన్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

గుండాలలో 609 మందికి చేయూత పెన్షన్లు

అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా గుండాల మండలంలో 609 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ మేరకు మండల కేంద్రంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సంక్షేమం, ఆర్థిక భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరూ సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. మండలానికి చెందిన 609 మందికి నూతన పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, గుండాల పీఏసీఎస్ చైర్మన్ అండెం సంజీవరెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, గుండాల సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షపతి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపీడీవో చండీరాణి, గుండాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడమే లక్ష్యం

నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించామని తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. గతంలో భూమి ఉన్న రైతులకే రైతు బీమా పరిమితమైందని, ప్రస్తుతం తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు కూడా రూ. 5 లక్షల బీమా సదుపాయం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల సాకారం చేయడం, రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ. 12 వేల ఆర్థిక సహాయం, మహిళలకు రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటోందని వివరించారు. మహిళా సాధికారతకు ఇందిరాగాంధీ అందించిన స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రజల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించే ఈ పథకాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కాటారం డీఎస్పీ

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- నేర నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి

- సైబర్ నేరాలు, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలి



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: పోలీస్ స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలను సమీక్షించేందుకు కాటారం డీఎస్పీ సూర్యనారాయణ మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, క్రైమ్ రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల వివరాలతో పాటు ఇతర ముఖ్యమైన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఎస్పీ.. సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసులో పారదర్శకంగా, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసు డైరీలు, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా నిరంతర పెట్రోలింగ్ చేపట్టడంతో పాటు గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, గంజాయి అక్రమ రవాణా, వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలపై వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరిధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించిన డీఎస్పీ, సిబ్బందికి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సాంబమూర్తి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలకు రంగం సిద్ధం

వీ. హన్మ నాయక్ ఆధ్వర్యంలో వేలాది మందితో పార్టీలో చేరేందుకు నిర్ణయం



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో గిరిజన సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీ. హన్మ నాయక్ తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరికపై చర్చించారు. ఈ నిర్ణయంపై ఎడ్మ సత్యం హర్షం వ్యక్తం చేస్తూ, చేరికల కోసం కృషి చేస్తున్న కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్‌ను అభినందించారు. త్వరలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సంప్రదింపులు జరిపి, కల్వకుర్తి నియోజకవర్గంలో వేలాది మంది సమక్షంలో భారీ చేరికల కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. వీ. హన్మ నాయక్‌తో పాటు ఆయన అనుచరులకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు.

ఎల్‌నినోపై ముందస్తు చర్యలు తీసుకుంటే విమర్శలా?

- ప్రకృతి విపత్తుపై రాజకీయ విమర్శలు తగవు
- బీఆర్ఎస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి : అశోక్
- కరోనా సమయంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు మరిచిపోయారా?
- ప్రకృతి వైపరీత్యాలకు రాజకీయ రంగు పులమడం తగదు: దొడ్ల అశోక్



క్రైమ్ మిర్రర్, మహదేవపూర్ ప్రతినిధి: ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పుడు ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించడం, ప్రజలను అప్రమత్తం చేయడం బాధ్యతాయుతమైన పాలనలో భాగమని కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ దొడ్ల అశోక్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం, రాబోయే వర్షాభావ పరిస్థితులపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందుగానే అప్రమత్తమై తగిన చర్యలకు సిద్ధమవుతుంటే, వాటిని స్వాగతించాల్సింది పోయి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గడం, తాగునీరు, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశాలను ముందుగానే అంచనా వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తోందని అశోక్ తెలిపారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి, వాటిని అధిగమించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

ప్రకృతి వైపరీత్యానికి రాజకీయ రంగు ఎందుకు?

రాష్ట్రంలో రాబోయే వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతుంటే, బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అంటూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని దొడ్ల అశోక్ ప్రశ్నించారు. ప్రకృతి ప్రకోపానికి, వాతావరణ మార్పులకు ఏదైనా రాజకీయ పార్టీని బాధ్యురాలిగా చేయడం హేతుబద్ధం కాదని అన్నారు. ప్రజలకు రాబోయే కష్టాలను ముందుగానే వివరించి, రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు సూచించడం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో రాజకీయ విమర్శల కంటే ప్రజలకు అండగా నిలవడం, ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడం ప్రతిపక్షాల బాధ్యత అని హితవు పలికారు.

కరోనా సమయంలో ప్రజల కష్టాలు గుర్తుకు రావా?

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా మహమ్మారి దేశవ్యాప్తంగా విజృంభించి ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసిందని అశోక్ గుర్తుచేశారు. ఆ సమయంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు. మరి అప్పట్లో కరోనా మహమ్మారిని కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకొచ్చారా? అంటూ ఆయన ప్రశ్నించారు. కరోనా అనేది ప్రపంచవ్యాప్తంగా సంభవించిన మహమ్మారి. అలాగే ఎల్‌నినో ప్రభావం కూడా ప్రకృతికి సంబంధించిన వాతావరణ పరిణామం. ఈ రెండింటినీ రాజకీయాలకు ఆపాదించడం సరైన విధానం కాదని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీగా బీఆర్ఎస్ నాయకులు కూడా ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర పరిస్థితుల సమయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.

రాజకీయాల కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యం

ప్రస్తుతం ఎదురయ్యే అవకాశం ఉన్న ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అశోక్ అభిప్రాయపడ్డారు. రైతులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ప్రభుత్వ చర్యల్లో లోపాలు ఉంటే నిర్మాణాత్మకంగా ప్రశ్నించాలని, అవసరమైన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే ముందస్తు చర్యలను రాజకీయ విమర్శలతో అడ్డుకోవడం కాకుండా, విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ దొడ్ల అశోక్ కోరారు.

నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవ మహాసభ: ఆమనగల్లులో గోడపత్రిక విడుదల

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న ఎల్బీనగర్ పరిధిలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం హాల్‌లో నిర్వహించనున్న 'రాజ్యాంగ దినోత్సవ మహాసభ' గోడపత్రికను నిర్వాహకులు ఆవిష్కరించారు. బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది డాక్టర్ కదిరే కృష్ణ ఆధ్వర్యంలో జరగనున్న ఈ భారీ సభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ వెల్లడించారు.ఈ సందర్భంగా వర్కాల శేఖర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఇటీవల రాష్ట్రంలో కొందరు అంబేద్కర్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలు, అనుచిత వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ అభిమానులు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాజ్యాంగం ద్వారా విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను, ఆయన కృషిని గుర్తుంచుకోవాలని సూచించారు. కులవివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా గొంతెత్తాలని, రాజ్యాంగ హక్కులు మరియు బాధ్యతలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ మహాసభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ మహాసభకు ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్‌వాదులు, మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యార్థులు, యువత మరియు వివిధ ప్రజా, బహుజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర ఫౌండర్ సుధాకర్, బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బొల్లు మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేష్, మాజీ వార్డు మెంబర్ మల్లేష్ నాయక్, మాజీ సర్పంచ్ రాము, బహుజన నాయకులు వెంకటేష్, పురుషోత్తం, పర్వతాలు, విజయ్, వెంకటేష్ రాజు, శీను, శివ తదితరులు పాల్గొన్నారు.





యువతకు ఉద్యోగ భరోసా: ఆమనగల్లు జాబ్ డ్రైవ్ ద్వారా 104 మందికి కొలువులు

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చొరవ

ఐదు విడతల్లో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఎంపికైన నిరుద్యోగ యువత

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు, నవంబర్ 17: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం తీసుకురావడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న 'సుంకిరెడ్డి -- ఉద్యోగ భరోసా' కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోంది. గత నెల అక్టోబర్ 13న ఆమనగల్లులో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ జాబ్ డ్రైవ్ ద్వారా ఇప్పటివరకు మొత్తం 104 మంది నిరుద్యోగ యువత ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ఈ జాబ్ డ్రైవ్‌కు 347 మంది హాజరుకాగా, 248 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు. వీరికి ఐదు విడతల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో భాగంగా అక్టోబర్ 16న 25 మంది, అక్టోబర్ 22న 31 మంది, అక్టోబర్ 23న 8 మంది, అక్టోబర్ 30న 13 మంది ఎంపికయ్యారు. తాజాగా నవంబర్ 16న నిర్వహించిన ఐదో విడతలో 27 మంది (కల్వకుర్తి మండలం 8, ఆమనగల్లు 6, వెల్దండ 5, తలకొండపల్లి 5, మాడ్గుల 3) ఉద్యోగాలు సాధించారు.ఉద్యోగాలకు ఎంపికైన 104 మంది యువతకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చిన్నదా, పెద్దదా అనే తేడా లేకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, విధుల్లో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మరిన్ని ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కంపెనీ ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి మహేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్ గ్రామ లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలను అందజేసిన

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ జగోపాల్ రెడ్డి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మహ్మదాబాద్ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకుచేయూత పెన్షన్ పత్రాలను గుడిమల్కాపురం శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ జగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య , అనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఎల్లప్పుడూ కష్టపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ నల్లబోతు సురేష్ యాదవ్, మాజీ సర్పంచ్ ప్రముఖ రెడ్డి సునీత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మదాబాద్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

